ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 01.04.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. డిజిటల్ చెల్లింపుల్లో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా మార్చడంలో - ఆర్బిఐ - కీలక పాత్ర పోషించిందని - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. భారత్ ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.

3. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ ఐదు రోజుల భారత పర్యటన కోసం ఈరోజు న్యూఢిల్లీ చేరుకున్నారు.

4. ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు, పంజాబ్ కింగ్స్‌జట్టుతో తలపడుతుంది.

**PRESIDENT RBI**

చెల్లింపు మౌలిక సదుపాయాలను నిరంతరం ఆధునీకరించడం, పటిష్టమైన ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం ద్వారా డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ను ప్రపంచ అగ్రగామిగా మార్చడంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక పాత్ర పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ముంబైలో ఈరోజు జరిగిన 90వ రిజర్వ్ బ్యాంకు వార్షిక ముంగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ ముర్ము... గత 9 దశాబ్దాలుగా ఆర్బిఐ – ప్రభుత్వ దార్శనీకత, విధానాలకు అనుగుణంగా పని చేసిందన్నారు. దేశం స్వాతంత్ర్యం పొంది వందేళ్లు పూర్తి

చేసుకుంటున్న తరుణంలో వికసిత్ భారత్ 2047 లక్ష్యం – వినూత్నమైన, అనుకూలమైన అందరికి అందుబాటులో ఉండే ఆర్థిక పర్యావరణ వ్యవస్థ అని రాష్ట్రపతి పునరుద్ఘాటించారు. వ్యవసాయం, చిన్న వ్యాపారాలు, గృహ నిర్మాణ రంగాలకు అవసరమైన మద్దతునిచ్చిన నాబార్డ్, ఐడిబిఐ, నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వంటి కీలక సంస్థల ద్వారా ఆర్థిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆర్బిఐ సహకారం చాలా ఉందని ముర్ము అన్నారు.

**సౌండ్ బైట్ ... రాష్ట్రపతి**

**NSD**

**AMIT SHAH-LWE**

భారత్ ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. వామపక్ష తీవ్రవాద ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల సంఖ్యను 12 నుంచి 6 కు తగ్గించడం ద్వారా దేశం ఒక కొత్త మైలురాయిని అధిగమించిందని అన్నారు. ప్రభుత్వం నక్సలిజం పట్ల ధృడమైన వైఖరిని అవలంబిస్తూ సశక్త, సురక్షిత్, సమృద్ధి భారత్ ను నిర్మిస్తోందని హోం మంత్రి పునరుద్ఘాటించారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో అమిత్ షా చెప్పారు.

**NSD**

**VIKSIT BHARAT YOUTH PARLIAMENT**

యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న మూడు రోజుల వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. సాంప్రదాయ యువజన పార్లమెంట్ మాదిరిగానే ఈ కార్యక్రమం యువతను – రాజకీయాలు ప్రజా విధానంతో అనుసంధానించడం, పరిపాలనా, దేశ నిర్మాణంలో యువత పాత్రను పెపొందించడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఈ యువజన పార్లమెంట్ ఉపయోగపడుతుంది. కోవిడ్-19 తర్వాత మొదటిసారి 300 జిల్లా నోడల్ రౌండ్లు స్వయంగా నిర్వహించారు. ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతం నుండి 75 వేల మందికి పైగా యువతీ, యువకులు మై భారత్ పోర్టల్ ద్వారా తమ వీడియో ఎంట్రీలను సమర్పించారు. జిల్లా, రాష్ట్ర రౌండ్ల తర్వాత ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత

ప్రాంతం నుండి 108 మంది యువతతో సహా అగ్రస్థానంలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులు జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. వీరు ఒక దేశం – ఒక ఎన్నిక, వికసిత్ భారత్ పై ప్రశ్నోత్తరాల సదస్సుతో సహా ఉన్నత స్థాయి చర్చలు, కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ పరిపాలనను పరిశీలించేందుకు లోక్ సభ, రాజ్య సభ సదస్సులకు కూడా హాజరవుతారు. గురువారం నాడు జరిగే ముగింపు కార్యక్రమంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ అవార్డులు, జాతీయ యువ అవార్డులను ప్రదానం చేస్తారు.

**NSD**

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**CHILE PRESIDENT: JAISHANKAR**

చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ ఐదు రోజుల భారత పర్యటన కోసం ఈరోజు న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆయనతో పాటు మంత్రులు , పార్లమెంటు సభ్యులు , వ్యాపార సంఘాలు , భారతదేశం-చిలీ సాంస్కృతిక సంబంధాలలో నిమగ్నమైన ప్రముఖ చిలీ ప్రజలు ఉన్నారు. చిలీ అధ్యక్షుడు బోరిక్ భారతదేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.... బోరిక్ పర్యటన భారత్-చిలీ మధ్య సహకారాన్ని బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని అన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో చిలీ అధ్యక్షుడు ఈరోజు జరప నున్న చర్చల తో కొత్త భాగస్వామ్యాలు , ద్వైపాక్షిక సహకారాలు మెరుగుపడతాయని డాక్టర్ జైశంకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మధ్యాహ్నం చిలీ అధ్యక్షుడు బోరిక్ - ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు. బోరిక్ ఏప్రిల్ 5న చిలీకి బయలుదేరే ముందు ఆగ్రా , ముంబై, బెంగళూరులకు వెళతారు. ముంబై , బెంగళూరులో, ఆయన రాజకీయ నాయకులు , వ్యాపార, పరిశ్రమ ప్రతినిధులు , టెక్ దిగ్గజాలను కలుస్తారు.

**NSD**

**LPG - PRICE DROP**

చమురు మార్కెటింగ్ కంపెనీలు ఢిల్లీలో వాణిజ్య LPG గ్యాస్ సిలిండర్ల ధరలను యూనిట్‌కు 41 రూపాయలు తగ్గించాయి. 19 కిలోల వాణిజ్య LPG సిలిండర్ ధర మార్పు ఈరోజు నుండి అమల్లోకి వస్తుంది. దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య LPG సిలిండర్ కొత్త ధర 17 వందల 62 రూపాయలు. కోల్‌కతాలో 44 రూపాయల 50 పైసలు, ముంబైలో 42 రూపాయలు, చెన్నైలో 43 రూపాయల 50 పైసలు తగ్గింది.

**NSD**

**IMD-WEATHER**

సౌరాష్ట్ర, కచ్ లలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు వేడి పరిస్థితులు నెలకొంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అస్సాం, మేఘాలయ, త్రిపుర, గుజరాత్ లోని కొన్ని ప్రదేశాల్లో వేడి, తేమతో కూడిన పరిస్థితులు ఉండవచ్చని, మధ్య మహారాష్ట్ర, మరఠ్వాడ, ఉత్తర కర్ణాటక, మధ్యప్రదేశ్, విదర్భ, చత్తీస్ గడ్, కొంకణ్, గోవా, తెలంగాణ, కేరళ లలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, ఈరోజు, రేపు దేశ వాయువ్య ప్రాంతంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

**IPL T20 CRICKET**

ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు, పంజాబ్ కింగ్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా, గత రాత్రి ముంబైలోని వాంఖేడ్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో ముంబై ఇండియన్స్ జట్టు 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌జట్టును ఓడించింది. 117 పరుగుల విజయ లక్ష్యాన్ని ముంబై 12.5 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు కోల్పోయి 121 పరుగుల తో సాధించింది. ముంబై ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ 41

బంతుల్లో 62 పరుగులు  చేసి నాటౌట్ గా నిలవగా,    సూర్యకుమార్ యాదవ్ కేవలం 9 బంతుల్లో 27 పరుగులు చేసి విజయానికి దోహదపడ్డారు.

**NSD**

**JAISHANKAR - MYANMAR**

ఆపరేషన్ బ్రహ్మ కింద భారత నౌకాదళానికి చెందిన సి130 జే విమానం 16 టన్నుల అత్యవసర మానవతా సహాయం బియ్యం, నిత్యావసర ఆహార పదార్థాలతో ఈరోజు ఢిల్లీ నుండి మాండలేకు బయలుదేరిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తెలిపారు. ఐఎన్ఎస్ గరియాల్ నౌక విశాఖపట్నం నుండి 442 మెట్రిక్ టన్నుల అత్యవసర ఆహారపదార్థాలతో బయలుదేరిందని కూడా మంత్రి చెప్పారు. మాండలేలో భారత ఆర్మీ ఫీల్డ్ ఆసుపత్రి ని ప్రారంభించినట్లు కూడా మంత్రి జైశంకర్ తెలిపారు.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**RAJADURAI:: KAMINI    DP-I    01.04.2025**

**PRESIDENT RBI**

President Droupadi Murmu has said that the Reserve Bank of India (RBI) has played a key role in making India a global leader in digital payments by continuously modernizing the country’s payment infrastructure and nurturing a vibrant fintech ecosystem. Speaking at the closing ceremony of the commemoration of RBI’s 90th year in Mumbai today, the President highlighted that the central bank’s remarkable journey over the past nine decades has been aligned with the vision and policies of the government. She emphasized that as India approaches the centenary of its independence, the mission of Viksit Bharat 2047 calls for a financial ecosystem that is innovative, adaptive, and accessible to all. President Murmu also acknowledged the RBI’s contribution to strengthening the financial ecosystem by establishing key institutions such as NABARD, IDBI, and the National Housing Bank. She noted that these institutions have

provided essential support to the agriculture, small business, and housing sectors.

**<><><>RAJADURAI/NET/1150 HRS**

**PR DP-I 01.04.2025**

**AMIT SHAH-LWE**

In a social media post, Union Home Minister Amit Shah sated that the government is taking a giant stride towards building a Naxal-free Bharat. He highlighted that the nation has achieved a new milestone by significantly reducing the number of districts most affected by left-wing extremism from 12 to just six. The Home Minister emphasized that the government is building a Sashakt, Surakshit and Samriddh Bharat with a firm approach to Naxalism while ensuring all-pervasive development. The Home Minister further stated that, Bharat is determined to uproot Naxalism completely by 31st March 2026.

**<><>ANUPAM/1057**

**VISHNU MP-I 01.04.2025**

**VIKSIT BHARAT YOUTH PARLIAMENT**

The three-day Viksit Bharat Youth Parliament by the Ministry of Youth Affairs and Sports will kick off in New Delhi today. Like traditional Youth Parliament, the event will serve as a powerful platform to connect young individuals with politics and public policy, fostering their engagement in governance and nation-building. For the first time since COVID-19, all 300 District Nodal Rounds were conducted in person and over 75 thousand young people from every State and Union Territory submitted their video entries through the MY Bharat portal.

After successful district and state rounds, top 3 candidates from each State and UT, totaling 108 youth, have been selected to participate at the national level. Participants will engage in high-level discussions and activities, including Question Hour on "One Nation, One Election" and "Viksit Bharat". The participants will also attend sessions in the Lok Sabha and Rajya Sabha for firsthand exposure to governance. The event will conclude on Thursday as Viksit Bharat Youth Parliament Awards and National Youth Awards will be conferred.

**<><><> CHIRAG/PIB/0751 HRS**

**PR DP-I 01.04.2025**

**CHILE PRESIDENT: JAISHANKAR**

President of Chile, Gabriel Boric Font, arrived in New Delhi today for a five-day visit to India. He is accompanied by a high-level delegation, including ministers, members of parliament, business associations, and prominent Chileans engaged in India-Chile cultural relations. This marks President Boric's first visit to India as head of state. External Affairs Minister Dr. S. Jaishankar called on President Boric and appreciated his commitment to strengthening India-Chile cooperation. Dr. Jaishankar expressed confidence that the Chilean President's discussions with Prime Minister Narendra Modi today would foster new partnerships and enhance bilateral engagement. Later this afternoon, President Boric will hold talks with Prime Minister Modi, covering the full spectrum of India-Chile relations. He will also meet President Droupadi Murmu, who will host a banquet in his honor. During his visit, President Boric will travel to Agra, Mumbai, and Bengaluru before departing for Chile on April 5. In Mumbai and Bengaluru, he will meet political leaders, business and industry representatives, and technology leaders.

**<><>ANUPAM/1115**

**VISHNU MP-I 01-04-2025**

**LPG - PRICE DROP**

Oil marketing companies have reduced the prices of commercial LPG gas cylinders by 41 rupees per unit in Delhi. The price change for a 19 kilogram commercial LPG cylinder will come into effect from today onwards. According to the Indian Oil, the new price for a 19 kg commercial LPG cylinder in the national capital is 1 thousand 762 rupees. The price of commercial LPG cylinder has dropped by 44 rupees 50 paise in Kolkata, 42 rupees in Mumbai and 43 rupees 50 paise in Chennai.

**<><><> AKSHIT/0741 HRS**

**VISHNU MP-I 01.04.2025**

**IMD-WEATHER**

India Meteorological Department has forecast Heat wave conditions at isolated places over Saurashtra and Kutch today. Places over Assam, Meghalaya, Tripura and Gujarat state can experience hot and humid Conditions. The Weather agency predicted Thundersquall accompanied with lightning and hail at isolated places over Madhya Maharashtra, Marathwada, North Interior Karnataka, Madhya Pradesh, Vidarbha, Chhattisgarh, Konkan and Goa, Telangana, Kerala and Coastal Karnataka. According to IMD, a gradual rise in maximum temperatures by 2 to 4

degrees celcius likely over Northwest India till tomorrow. The maximum temperature is likely to hover around 36 degrees Celsius with the minimum temperature at around 16 degrees Celsius.

**<><><> AKSHIT/0719 HRS**

**IPL**

In IPL T20 Cricket, Lucknow Super Giants will face Punjab Kings at Ekana Cricket Stadium in Lucknow this evening. The match will begin at 7.30 PM. Both teams have 2 points, with Lucknow in third place and Punjab in fifth.

**PR DP-I 01.04.2025**

**JAISHANKAR - MYANMAR**

External Affairs Minister Dr S Jaishankar has said that under Operation Brahma, an Indian Air Force C-130J aircraft departed for Mandalay from Delhi today morning carrying 16 tonnes of essential humanitarian aid, rice and essential food items. He said, a ship of Indian Navy INS Ghariyal departed from Vishakhapatnam with 442 metric tonnes of essential food items. Dr Jaishankar informed that the Indian Army field hospital unit has been operationalized in Mandalay.

A report:

**[V/C - AISHWARYA]**

"***India's assistance and response Under Operation Brahma is also guided by policies like Neighoourhood First, Act East and SAGAR, in addition to India's age-old ties with Myanmar. As First Responder to natural disasters in the region, India has swiftly mobilized emergency assistance, a team of rescue and medical professionals, relief materials including food, water, tents, medicines, and essential supplies to assist Myanmar and its people from 29th of March. In a statement, the Embassy of India said that it is engaged with Myanmar authorities and stakeholders for continuing support in the weeks ahead, as Myanmar assesses the full extent of the damage and begins its rehabilitation and recovery efforts.***

***Meanwhile, the death toll in last week's devastating 7.7 magnitude earthquake in Myanmar has crossed two thousand. Myanmar's military leadership has said that over 2,056 people have lost their lives in the powerful earthquake so far while more***

***than 3,900 people have been injured with 270 still missing. Strong Tremors were also felt in Thailand, Vietnam, Laos and southwest China. ASIHWARYA RAI NIGAM, AKASHVANI NEWS, DELHI."***

**<><>ANUPAM/1110**